
# తోడు దొంగలు

అరిగె రామారావు



ఆటోలోంచి దిగిన నిరంజనరావుని చూచి అతని భార్య జానకి ఆశ్చర్యపోయింది. ముందుగదిలో చదువుకొంటున్న అతని పిల్లలు కూడా తండ్రి వంక వింతగా చూశారు.

"ఎందుకర్రా అంత ఆశ్చర్యంగా చూస్తున్నారు?" అన్నాడు నిరంజనరావు నవ్వుతూ.

"ఏ రోజూ రాత్రి పదకొండు గంటలు దాటితేగాని రానివారు ఈ రోజు తొమ్మిది కాకుండానే యింటికి వస్తే ఆశ్చర్యం కాక మరేంటి సార్!" అంది భార్య.

నిరంజనరావుకి సచివాలయంలో ఒకానొక 'కీ'సెక్షన్‌లో 'మరీ కీ' సీట్లో వుద్యోగం. కీ సీట్లల్లో వస్తేసేవాళ్లు 'కీ' బారుల్లో, లాడ్జీల్లో వుంటారన్నది జగమెరిగిన సత్యం. ఈ సత్యం తెలిసిన పార్టీలు అతడ్ని ఏ బార్‌లోనో కలిసి బేరం సెటిల్ చేసుకుంటాయి. ఆ పార్టీల దగ్గర ఇటు చెయ్యి. అటు గొంతూ తడుపుకొని బరువెక్కిన జేబుతో. క్రైపెక్కిన కాయంతో ఏ ఆటోనో ఎక్కి రాత్రి ఏ పదకొండు గంటలకోగాని యింటికి జేరడు. తద్భిన్నంగా ఇవ్వాళ పెందరాడే యింటికి వచ్చేసరికి భార్య ఆశ్చర్యంలో మునిగిపోయింది.

అప్పుడు మధ్యాహ్నం లంచవర్‌లో పరబ్రహ్మం చెప్పిన సమాచారం భార్యకు చెప్పి ఆమెను ఆశ్చర్యంలోంచి లేవనెత్తాడు.

పరబ్రహ్మం అతని కొలీగ్. అతను కూడ మరో 'కీ'సెక్షన్లో "కీ"సీట్లో డబ్బులు పిండుకుంటున్నాడు. ఇలాటి నిరంజనరావులూ, పరబ్రహ్మలూ "గివ్ అండ్ టేక్" అనే సంపాదనా సూత్రాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని ఒకరి కొకరు సహకరించుకుంటున్నారు.

నిరంజనరావుకి తన సొంత పనిలో పరబ్రహ్మం మాట సాయం కావల్సివచ్చింది. అది అతను చేసిపెట్టాడు. దాన్ని గురించే ఇప్పుడు భార్యకు చెబుతున్నాడు—ఇవ్వాళ తొందరగా అతను యింటికి రావడానికి కూడ అదే కారణం!

"అయితే లారీ రాత్రి ఎన్నింటికి వస్తుందండి?" అంది జానకి.



"ఒంటి గంటకు వస్తుందన్నాడు అప్పటి వరకు మనం మెలకువగా వుండాలి! అవునూ ఇంతకీ వాటిన్ని ఎక్కడ పెట్టిద్దామంటావు?" లుంగీ చుట్టుకుంటూ అన్నాడు.

"ముందు గదిలో."

"అమ్మో! ముందు గదిలోనా? వెనక వసారాలో పెట్టిద్దాం. అక్కడున్న బాయిలర్. బొగ్గుల బస్తా తీసేసి ఖాళీ చెయ్యి. తీరా లారీ వచ్చాక హడావుడి అవుతుంది" అన్నాడు.

భర్త చెప్పింది చిటికెలో చేసేసింది.

"అవునూ, వాటిన్ని దింపడానికి మనుషులు కావాలి. ఎట్లా?"

భార్యా భర్తలిద్దరు కాసేపు ఆలోచనల్లో పడ్డారు.

నిరంజనరావు చిటికేసి, "ఐడియా! మన పని మనిషి మొగుడు రిక్షా రాజయ్య వున్నాడుగా. వాడికి కబురు పంపించు" అన్నాడు.

వాళ్ళ పనిమనిషి ఆ ఏరియాలోనే గుడిశ వేసుకొని వుంటుంది.

నిరంజనరావు పెద్దకొడుకెళ్ళి వాళ్ళ పని మనిషిని పిలుచుకు వచ్చారు. జానకి పని మనిషికి విషయం చెప్పింది.

"మా నచ్చినోడు తిండి తింటానికి

# తరంగాలు

కొండనో కోమలాంగినో కోననో స్వ
దేశమాతనో మందినో
దివిజనో క
ళాగ్నినో మరోదానినో ఆర్తి రగులు
నట్లు ప్రేమించి పరవశమైన చాలు.

— కొత్తపల్లి
సత్య శ్రీమన్నారాయణ

వుప్పుడే గుడిశకొచ్చాడు మళ్ళీపోతాడేమో. అడిన్ని పిల్చుకొస్తా" అని వుషారుగా మళ్ళీ గుడిశకు పరుగెత్తింది.

రిక్షా రాజయ్య వచ్చాడు. నిరంజనరావు వాడితో గుసగుసలాడారు. ఏభై రూపాయిలకు బేరం సెటిల్ చేశాడు. మరో మనిషిని అతనే తెచ్చుకోవాలి. లారీరాగానే గప్‌చిప్‌గా సరుకు దించి లోపల పెట్టేయాలి

* * *

రాత్రి పన్నెండవుతూంది....

సంగడు ఖాళీరిక్షా తొక్కుకుంటూ వస్తున్నాడు. అప్పుడు రోడ్లు నిర్మానుష్యంగా వున్నాయి. ఆకాశంలో మాత్రం మబ్బులు క్రిక్కిరిసి వున్నాయి -ఆకాశం మబ్బుల మహారణ్యంలాగా వుంది. మబ్బులు వేగంగా కదులుతూంటే అరణ్యంలోని చెట్లు తలలు వూగిపోతున్నాయి అన్నట్లుంది. చల్లగా వీస్తోన్న గాలి ఆ మబ్బులచెట్ల కొమ్మల మీదనుంచే వీస్తోన్నట్లుగా వుంది.

సంగడు తలఎత్తి ఆకాశంలోని మబ్బుల కేసే చూస్తోన్నాడు. ఆ మబ్బుల అడవికేసి అలా చూస్తోంటే ఆదిలాబాద్ జిల్లాలో తామున్న అడవి గుర్తుకువస్తుంది. ఈ నగరాలకు దూరంగా. ఈ నాగరికత కందకుండా దట్టమైన అడవుల్లో. చిక్కటి చెట్ల నీడల్లో అడవితల్లి అక్కున. తమ వనదేవత ముత్యాలమ్మ కనుసన్నల్లో నిశ్చింతగా తాము గడిపిన ఆ ప్రశాంతమయిన రోజులు గుర్తుకు వస్తున్నాయి.

సంగడికి ఆకాశంలో దట్టంగా క్రమ్ముకున్న మబ్బుల్ని చూచినా– హైదరాబాదులో మాటిమాటికి జామయిపోయే రద్దీ ట్రాఫిక్‌ని చూచినా, సిటీలో క్రిక్కిరిసినట్లున్న యిళ్ళను చూచినా. నగరంలో తరచూ


నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
**డిసెంబర్ 18న విడుదల!**
**శ్రీ వంశీకృష్ణ** వారి నూతన ప్రచురణలు!

ఆర్. సంధ్యాదేవి.......... **రత్న సంకెళ్ళు**.............. రూ.15/-
ఎన్. ఆర్. నంది.......... **కీలు బొమ్మలు**.............. రూ.15/-
డా॥ సి. ఆనందారామం.. **శారద**.............. రూ.17/-
కావిలిపాటి విజయలక్ష్మి
**ఆశల ఆరాటంలో జీవన పోరాటం**... రూ.17/-

సెప్టెంబర్‌లో విడుదలయ్యాయి – చదివారా?

వాసిరెడ్డి సీతాదేవి...... **మానిని మనసు**.............. రూ.14/-
డా॥ సి. ఆనందారామం... **అంది అందనిది**.............. రూ.13/-
కె. రామలక్ష్మి.......... **కొత్త కోరిక**.............. రూ.16/-
ఎన్. ఆర్. నంది.......... **మృత్యువుని మోసగించిన మనిషి**... రూ.16/-
సి. వి. రమణ.......... **ఫిల్మ్ తీసి చూడు**.............. రూ.12/-
గిరిజ శ్రీభగవాన్...... **కలికాయలా పెళ్ళిళ్ళు**.............. రూ.16/-

కావలసిన పుస్తకం ధరలో రూపాయి తగ్గించుకుని
M.O. పంపితే...ఆ రూపాయికి V.P.P. లో కోరిన పుస్తకం పంపగలం!

శ్రీ వంశీకృష్ణ పబ్లికేషన్స్
గాంధీనగరం, విజయవాడ-520003
ఫోన్ 74331



గుడివాడ కాదు ఇప్పుడు విజయవాడలో




కమ్మ కులస్థులు ఇక్కడా అక్కడా అని లేదు.
ఎక్కడున్నా సరే సరైన సంబంధాలు సమకూరుస్తాము.
సంప్రదించండి:
**కాకతీయ ఇన్‌ఫర్‌మేషన్ సర్వీస్**
లారీ ఓనర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపం ఎదురుగా
బెంజి సర్కిల్ - విజయవాడ-520006

జరిగే నిరసన ప్రదర్శన వూరేగింపులు చూచినా తమ అడవులే గుర్తుకొస్తాయి. అడవిలాగా పెరిగిన దుబ్బు క్రాఫింగులను చూచినా తమ అడవులే వస్తాయి. ఆనాటి జ్ఞాపకాలతో మనస్సంతా తియ్యటి వూటలు కదిలినా, మళ్ళీ మరుక్షణంలో ప్రస్తుతం గుర్తుకొచ్చి చేదుచేదుగా మారిపోతుంది.

రోడ్డుమీద నిలబడి బీడీ త్రాగుతున్న రిక్షా రాజయ్య సంగడి రిక్షాను చూశాడు....

* * *

నిరంజనరావు ఇంటికి నాలిగిళ్ళవతల వున్న ట్యూబ్ లైటుచుట్టూ పురుగులు పూరికే గిరికీలు కొట్టుతూన్నాయి.

అతని ఇంటిముందు వున్న వేపచెట్టు ఆకుల మీద వాళ్ళ బెడ్‌రూమ్‌లోని లైటు వెలుగు పడుతూంది.

సంగడు రిక్షా ప్రక్కన ఆపుకొని వేప చెట్టుకింద కూర్చున్నాడు. చెట్టుకింద క్రీనీడలో సంగడి నల్లటి ముఖం మరో నీడ లాగా వుంది.

నిరంజనరావు సిగరెట్టు త్రాగుతూ గుమ్మంలో కూర్చొని, రాజయ్యతో లోగొంతుకతో మెల్లగా కబుర్లాడుతున్నాడు.

ఇంతలో దూరంగా లారీ శబ్దమయింది. కొన్ని క్షణాల తర్వాత లారీ ఆ గల్లీలోకే వస్తోన్నట్టు ఆ శబ్దం దగ్గరయింది.

లారీ లైట్ల ఫోకస్ మొగంమీద పడేసరికి సంగడు చెయ్యి మొగానికడ్డంగా పెట్టుకున్నాడు.

నిరంజనరావు రాజయ్యతో కలిసి బయటికి వచ్చాడు. వేపచెట్టుని ఆనవాలుపట్టి లారీ సరిగ్గా ఆ యింటిముందే ఆగింది. లారీ లైట్లు ఆఫ్ అయ్యాయి.

లారీ కేబిన్‌లోంచి ఒక వ్యక్తి క్రిందకు దిగాడు. మనిషి నల్లగా, లావుగా, తుమ్మ మొద్దులాగా వున్నాడు. నిరంజనరావు చొక్కా గుండీలు పెట్టుకుంటూ ముందుకు వచ్చాడు. ఆ వ్యక్తితో గుసగుసలాడాడు. తర్వాత రాజయ్యని పిలిచాడు.

రాజయ్య లారీ పైకి ఎక్కి సంగడిని చెయ్యి వూపి పిలిచాడు. సంగడు భుజం మీద గుడ్డను దులిపి తలకు కట్టుకొని, లారీ దగ్గరకు వచ్చాడు. లారీ లోపలికి తొంగి చూశాడు. పెద్దగా లోడేం లేదు. బొగ్గుల బస్తాలు పదో పదిహేనో వున్నాయి. వీటి కోసమేనా తనని పిలిచింది అనుకున్నాడు.

రాజయ్య లారీ అంతా పరచిన బొగ్గుల బస్తాలను తీసి ఒక ప్రక్కకు పెడుతున్నాడు.

సంగడు కూడా లారీ ఎక్కి, రాజయ్యకు సాయం చేయసాగాడు.

ఒక బస్తా తీయగానే బస్తాల క్రింద వున్న అసలు 'మాల్' బయటపడింది. దాన్ని చూడగానే సంగడు చేష్టలుడిగిన బొమ్మలాగా నిల్చుండిపోయాడు. కొన్ని క్షణాలసేపు అతడి మెదడు మొద్దుబారిపోయింది. కాళ్ళూ చేతులూ వణకసాగాయి.

ఆ 'మాల్' మీద నుంచి వచ్చిన వాసన గుప్పుమంది. ఇది తనకు బాగా అలవాటైన వాసన. ఆ వాసన్ని పసిగట్టినట్లు అతని ముక్కుపుటాలు అదిరాయి... అది టేకు చెక్కల పచ్చి వగరు వాసన. తను ఆ వాసనలోనే పుట్టి, ఆ వాసన్లోనే పెరిగాడు. తనకు అత్యంత ప్రియమైనది. ఒకప్పటి తన బ్రతుకులు ఆ వాసనతోనే ముడిబడ్డాయి. ఆ వాసన్ని గట్టిగా గుండెల్లోకి పీల్చుకున్నాడు. గుండెల నిండా హాయి— గుండెలో అడవి పూలు గుబాళించినట్లనిపించింది.

"ఏందహే అట్టా నిలబడ్డావు? బత్తాలు లాగు!" రాజయ్య గదమాయింపుకు వులిక్కిపడ్డాడు.

బస్తాలు పక్కకు పెట్టసాగాడు.

సైజుల వారీగా కోసిన టేకు చెక్కలు ఒకదానిమీదఒకటిపేరుసగా పేర్చివున్నాయి.

ఈ మాదర్చోత్ ముండాకొడుకులు ఈ అర్ధరాత్రి పూట చేస్తోన్న 'గోల్‌మాల్' పని ఇదన్న మాట! అడవిలో టేకు చెట్లు నరికి దొంగచాటుగా కలప తెచ్చుకుంటున్నారన్న మాట! పరిమితుల్లు లేకుండా చేస్తోన్న దొంగ వ్యాపారం.

'అమ్మా, అడివి తల్లీ! నిన్ను ముక్కలు ముక్కలుగా కోసి దొంగచాటుగా తెచ్చి అమ్ముకుంటున్నారా తల్లీ!' అనుకుంటూ వణుకున్న చేతుల్తో వాట్ని తాకాడు.

"రాజయ్యా, వీడెవ్వడో్ని డల్ ఫెల్లోని తీసుకొచ్చావేంటి? పన్జేయకుండా నిలబడి చూస్తున్నాడు?" అని నిరంజనరావు విసుక్కున్నాడు. రాజయ్య తన మీద కసురుతున్నాడు.

"నీవు కిందకు దిగు. నేను చెక్కలు అందిస్తా!" అన్నాడు రాజయ్య.

సంగడు నీరసంగా క్రిందకు దిగాడు. పై నుంచి రాజయ్య అందిస్తోన్న చెక్కల్ని యాంత్రికంగా అందుకుని క్రింద పెడుతున్నాడు. అతని మనస్సు ఎక్కడెక్కడికో పోతూంది. ఆదిలాబాద్ అడవుల్లో తిరుగుతూంది.

ఇంతలో బూట్ల టకటకా, లాఠీ కర్ర శబ్దం వచ్చింది. లారీ మీద టార్చిలైటు కాంతి పడింది.

ఆ ఏరియాలో బీట్ తిరుగుతున్న నైట్ డ్యూటీ కానిస్టేబుళ్ళు యిద్దరు అటుగా వచ్చారు.

"ఇదర్ క్యాకర్ రహే!" అంటూ లారీ దగ్గరికి వచ్చారు.

వాళ్ళను చూడగానే నిరంజనరావు భయంతో బిత్తరబిగుసుకుపోయాడు.

తుమ్మ మొద్దు మాత్రం ధైర్యంగా ముందుకు వచ్చి ఆ కానిస్టేబుల్స్‌ను ప్రక్కకు తీసికెళ్ళి గుసగుసలాడాడు. చాలసేపు మంతనాలు ఆడేక, నిరంజనరావు దగ్గరికివచ్చి, "ఒక వంద రూపాయిలు వాళ్ళ మొగాన కొట్టండి సార్!" అన్నాడు.

నిరంజనరావు డబ్బు ఇచ్చాడు. ఇతరుల చేత తన చేతులు తడిపించుకోవడమే గాని, ఇతరుల చేతులు తడపడం అలవాటు లేనందున ఆ వందా ఇవ్వడానికి అతను గిలగిల్లాడిపోయాడు.

డబ్బు పుచ్చుకుని "జల్దీ జల్దీ కరో!" అంటూ ఉషారుగా వెళ్ళిపోయారు బీట్ కానిస్టేబుళ్లు.

నిరంజనరావు రిలీఫ్‌గా గాలి పీల్చుకున్నాడు.

చెక్కల్ని క్రిందకు దింపడం పూర్తయిపోయింది. మళ్ళీ వాట్ని వెనుక వసారాలోకి చేర్చటం మొదలుపెట్టారు.

సంగడు చెక్కల్ని లోపలికి మోసుకెళ్ళుతూ గుమ్మంలో నిలబడి నిరంజనరావుతో మాటాడుతున్న తుమ్మమొద్దువంక చూశాడు. లైటు వెలుగు అతని మొగాన

## సూక్తిసుధ

శ్లో॥ హాలా హాలోనైవ విషం
విషం రమా
జనాః వర్యం వ్యత్యయ మత్ర
గాహతే।
నిపీయ జాగర్తి సుఖేనతం శివః
స్పృశన్నిమాం మూర్ఛతి
నిద్రయా హరిః॥

హాలాహలం విషం ఎంత మాత్రం కాదు. లక్ష్మియే విషం! కాని లోకులు తిరగేసి చెప్పుకుంటారు. ఏమంటే కంఠదఘ్నంగా హాలాహలం త్రాగి శివుడు సుఖంగా వున్నాడు. రమను అనగా లచ్చి తల్లిని ముట్టుకున్న మాత్రం చేత మహావిష్ణువు నిద్రించి మూర్ఛలో మునిగి వున్నాడు.

# ఆ క్షణంలో....

ఈ సమరం ముగిస్తున్నాను
 సెలవు—
అనుకోనిది జరిగిందేమో-అని
అనుకొని ఆశ్చర్యపోతే.
అనుకొన్నది కాస్తా-మళ్ళీ
అనుకోకుండా ఎదురు తిరిగితే
అందిందేదో అందుకో
అదే జీవితం-అని
మీరంటారని తెలుసు—

తెలిసీ తెలియని దేదో
తెలిసిందని తెలిసేసరికి
కల నిద్ర లాగ కరిగి
కోరరాని దృశ్యాలు కళ్ళకు కనిపించి
పొంగులుగా దుఃఖం వస్తోందంటే
ఛీ. ఛీ. అది నీ బలహీనత!
అంటారని తెలుసు-

అసంతృప్తి కేంద్రంగా
ఎంత వర్తులం ఈ భూమి!
పదవి చాలదు; ప్రేమ దొరకదు.
ఆకలి తీరదు ఆయువు పెంగదు.
వ్యక్తికి సంఘంతో సంఘర్షణ
మారదు గాక మారదు—

ముందుకే చూడమంటాడొకడు
వెనక్కు చూసుకు మరీ. ముందుకు
చూడమంటా డింకొకడు
వెనకా ముందూ కానేకాదు
వర్తమాన మవశ్య మనువర్తనీయం
అంటాడొక డెవడో—
ఎంతగా బాధించి బోధించినా
తద్ధర్మ కాల పురుషుడికి
అసలు రహస్యం తెలుసునని
నాకు తెలుసు—

అంబరంనుంచి దిగిరాదు ఆలోచన
అంగాలను చేరదు ఆచరణ
అసందర్భంగా. నర్మ గర్భంగా
అమావాస్య చీకటిలో కనుసైగలాగ
ప్రపంచం నడుస్తోందని తెలుసు—

చదువుల్లో మర్మం తెలియదు
బతుకుల్లో వంకర తీరదు
విహాయ సాంచలాలకు విస్తరించిన
సౌందర్యం. ఏ అనుభవంలోకి
ఒదగదు—

వచ్చే యుద్ధం.
పోయే శాంతి—గా
ఉందీ జబ్బుపడ్డ నాగరికత
ప్రాణం కాపాడుతామంటే
పాడెని అలంకరించమంటుంది—

చిరంజీవిని మానవుణ్ణి
చేసే అభిశంసన. ఆత్మవంచన-
సంతోషం సాపేక్షమని తెలిశాక
నిరపేక్షంగా నిష్క్రమించడం
న్యాయమని తోచి-

కన్నీటి తడినీ. చూపుల కోరికలనీ
మాటల మార్దవాన్ని
పాటలో పూర్తికాని చరణాన్నీ
వదిలేసి—

హద్దులేని ఏకాంత సముద్రం మీద
తనువేలేని తలపు వాహనంలో
మంద్ర సంగీతేందనం వెలిగించి
తంత్రాణువునై — ప్రయాణించాలని.
ఈ సమరం ముగిస్తున్నాను
సెలవు—

—ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

పడుతూంది. తుమ్మమొద్దులాటి ఆ వ్యక్తిని చూడగానే సంగడి వళ్ళు జల్లుమంది.

'ఈ మనిషిని ఎక్కడ చూశానబ్బా?' అని ఆలోచనలో పడ్డాడు....

"ఏంయ్ ఏంటి వూకే దిక్కులు సూత్తున్నావు బేగి కానియ్" అని దబాయించాడు తుమ్మమొద్దు.

ఈ గొంతు కూడా తను ఎక్కడో విన్నాడు. ఇదే బొంగురుకంఠం. ఇదే దబాయింపు. ఇదే జులుం. ఇదే కర్కశత్వం ఎక్కడో విన్నాడు. ఎక్కడ విన్నాడు?

తన మీద పెత్తనం చెలాయించిన గొంతులు. తనని బండబూతులు తిట్టిన గొంతులు. తనని శాపించిన గొంతులు. తనని బెదరించి. అదిలించిన గొంతులు. తన మీద గర్జించిన గొంతులు....గాండ్రించిన గొంతులు....ఇన్ని గొంతుకల్లో ఎవరి గొంతుక యిది?....

"నీయమ్మా మొగుడి సొమ్మురా? నీ యమ్మ...."—ఒక నికృష్టపు తిట్టు!

సంగడి అంతరాంతరాల్లో ప్రతిధ్వనించింది ఆ గొంతుక! ఫెటిల్లుమని భుజం మీద పడ్డ లాఠీదెబ్బ!

సంగడు అప్రయత్నంగా భుజం తడుముకున్నాడు. అవును. అదే! అదే! ఆ సర్కిలు గాడే వీడు!

సంగడు అడివిలో పరుగెత్తుతున్నాడు. పరుగెత్తే అడుగుల క్రింద నలిగి ఎండుటాకులు గలగలమంటున్నాయి

అడుగులు పరుగెత్తుతున్నాయి. చీకటి చెట్లల్లోంచి. చీకటి తుప్పల్లోంచి పరుగెత్తుతున్నాయి. అడవి అదురుతూంది— గుండె అదురుతూంది. అయినా ఆ కాళ్ళు పరుగెడుతూనే వున్నాయి.

ఇంతలో ఒక కేక- "రేయ్. ఎవడ్రా అది? ఆగరా!" అడివిలో ప్రతిధ్వనించింది.

పరిగెత్తే అడుగులు ఆగిపోయాయి.

"రేయ్. ఎవడ్రా?" మళ్ళీ మరో కేక ప్రతిధ్వనించింది. అడివి అదిరింది. గుండె బెదిరింది....అడుగులు తడబడ్డాయి....

టకటక బూట్ల శబ్దం దగ్గరయింది....

పొదలోంచి బయటకు వచ్చిన పులిలాగా ఖాకీ యూనిఫారమ్ ముందుకు వచ్చి నిలబడింది. చేతిలో లాఠీకర్ర. ఆకుపచ్చ తలపాగా ఫారెష్టుగార్డు సర్కిలు మోడ్రన్ యమధర్మరాజులాగా ఎదురుగా నిలబడ్డాడు.

సంగడు వణికిపోయాడు.

"ఏంట్రా ఆ మూట?" అడివిగుండె అదిరేటట్లు. బెదురుగుండె పగిలేటట్లు ఫారెస్టు గార్డు గొంతు భీకరంగా ఘర్జించింది.

"ఇదా దొరా? ఇప్పపువ్వు దొరా!"

"ఇప్పి సూపరా నా కొడకా!"

మూట విప్పి చూపాడు.

"ఎడకి తీసికెళ్ళుతున్నావురా నాకొడకా! అమ్ముకోటానికా?"

సంగడు. "ఎంతో లేదు సారా! దోకిలో కూడ వుండదు." అన్నాడు మెల్లగా.

"సాంచ్ కిలోలు పైనుంటే దోకిలోలు అంటావురా? నాకే చెప్పుతున్నావు. నా కొడకా! సర్కారు సొమ్ము దొంగదాటుగా అమ్ముకొంటావురా? నీయమ్మా మొగుడు సొమ్మురా? నీ యమ్మ.... నా కొడకా!"

దబ్బుమని లాఠీ దెబ్బ భుజంమీద పడింది. మళ్ళీ ఆ భుజంమీద- ఈ భుజంమీద-మెడ మీద-మళ్ళీ వీపు మీద-కాళ్ళ మీద-చేతుల మీదా....ఆగకుండా పడినచోటే మళ్ళీ మళ్ళీ కసిగా క్రూరంగా పడుతూంది.

"కొట్టకుదొరా- నీ కాల్మొక్తా దొర-నీ బాంచను దొరా-సంపకు దొరా-కొట్టకు దొరా నా కూతురుకు మూణ్ణాలమట్టి గంజినీళ్ళు లేవు దొరా! సోషొచ్చి పడివుంది.... ఈ పువ్వు బస్తీల అమ్మి. దానికి గుక్కెడు గంజినీళ్ళు పోద్దామని తీసికెళ్తున్నా దొరా! నీ బాంచను దొరా- వదిలెయ్ దొరా-కొట్టకు దొరా-" సంగడు ప్రాధేయపడుతూ. ఆ లాఠీ దెబ్బలన్ని కాచుకుంటానికి కింద బడి దొర్లుతున్నాడు.

అయినా సర్కిలు కనికరించలేదు. తిట్టుతూనే వున్నాడు. లాఠీతో దొరికిన చోటల్లా కొట్టుతూనే వున్నాడు. సంగడు దీనంగా

అరుస్తూనే వున్నాడు- అర్థిస్తోనే వున్నాడు.

"వీయమ్మా మొగుడు సొమ్మురా ఇదిః"

అడివి ప్రతిధ్వనిస్తోంది. ధ్వని- ప్రతిధ్వని. ధ్వని-ప్రతిధ్వని. ధ్వని-ప్రతిధ్వని- ధ్వని. ధ్వని. ధ్వని....

చెట్టు కొమ్మమీద వుడతా-

పొదలోంచి పొంచి చూస్తోన్న కుందేలు పిల్లా—

గూటిలోని చిలకా-

పుట్టలోని పాము-

కొమ్మలోని మిన్నాగూ-


అవీన్నీ- ఇవన్నీ బిత్తరపోయి, గుడ్లప్పగించి జాలి జాలిగా, భయ భయంగా ఈ అన్యాయాన్ని చూస్తోనే వున్నాయి- ఈ వచ్చికలివి కంటూనే వున్నాయి....

అదిలాబాద్ జైల్లో ఆరువారాల శిక్ష అనుభవించి వంగడు మళ్ళీ అడవిలోని తన గుడిశకు తిరిగి వచ్చాడు.

తన వంక విలువుగుడ్లేసుకొని చూస్తోన్న పెళ్ళాన్ని: "ముత్తెం ఏదేః మన ముత్తెం ఏదేఃపిల్ల ది ఏడికి పోయిందేః"అని అడిగాడు.

అటు మట్టిదిబ్బ చూపించింది.

చిన్న మట్టి దిబ్బ మీద మొలిచిన ఒక




పిచ్చి మొక్క. గాలికి మెల్లగా వూగుతూంది "అయ్యా. అయ్యాః"అంటూ తన బుల్లి చేతులు చాస్తోన్నట్లు—తనని పిలుస్తోన్నట్లు వంగడు ఏడుస్తూ ఆ మట్టిదిబ్బమీద కూలిపోయాడు.

ఆ మట్టి దిబ్బలోంచి తన చిన్న కూతురు. "అయ్యా బువ్వా. అయ్యా బువ్వ అమ్మా బువ్వ ఆకలి.... అమ్మా. బువ్వాః" అని ఏడుస్తోన్నట్లనిపించింది....

"ఆకలికి తాళలేక ఏడ్చి ఏడ్చి శోషొచ్చి లుంగ చుట్టుకుపోయి. గిలగిల్లాడి పేనాలు వదిలింది నా బిడ్డః" భార్య ఏడుస్తూ చెప్తుతూంది....

వంగడు వేపచెట్టుక్రింద నిలబడి కళ్ళల్లోంచి వుబికిన కన్నీటిని తుడుచుకుంటూ చూశాడు—

విరంజీవరావు యిచ్చిన నోట్లను లెక్కపెట్టుకుంటూ కనిపించాదు ఫారెస్టు గార్డు వర్మింలు.

"వీయమ్మా మొగుడు సొమ్మురా ఇదిః"

వంగడి. గుండెల్లో ఆగని హోరు.



Chhaya/PP/415